ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.12.02.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్ష సభ్యుల ఆందోళన మధ్య మధ్యాహ్నం 12 గంటల వరకు సభ వాయిదా పడి, తిరిగి ప్రారంభమైంది.

2. అమెరికాతో వాణిజ్య ఒప్పందం తర్వాత దేశ వాణిజ్య మిగులు ఏటా 90 బిలియన్ యుఎస్ డాలర్లు దాటవచ్చని ఒక భారతీయ స్టేట్ బ్యాంక్ పరిశోధన నివేదిక పేర్కొంది.

3. భారత్ తో వాణిజ్య ఒప్పందాన్ని చారిత్రాత్మకమైనదిగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు.

4. ఐసీసీ టి20 ప్రపంచ కప్ లో భాగంగా ఈ సాయంత్రం 7 గంటలకు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో భారత్, నమీబియాతో తలపడుతుంది.

-----------------------------

**LS - ADJOURN**

లోక్ సభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్ష సభ్యుల ఆందోళన మధ్య మధ్యాహ్నం 12 గంటల వరకు సభ వాయిదా పడింది. ఈ రోజు సభ సమావేశం అయినప్పుడు ఉప సభాపతి కృష్ణ ప్రసాద్ తెన్నిటి ప్రశ్నోత్తరాల సమయాన్ని చేపట్టడానికి ప్రయత్నించగా కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకేలతో సహా పలు ప్రతిపక్ష పార్టీ సభ్యులు సభాపతి వేదిక వద్దకు వెళ్లి నినాదాలు చేయడం ప్రారంభించారు. కేంద్ర విద్యుత్ సహాయ మంత్రి శ్రీపాద్ యస్సో సాంకేతికంగా, వాణిజ్య

పరంగా విద్యుత్ రంగంలో జరిగిన నష్టం గురించి సంబంధించిన ప్రశ్నకు సమాదానం ఇవ్వడానికి ప్రయత్నించగా సభ్యుల ఆందోళన మధ్య మంత్రి ఆ ప్రశ్నకు సమాధానం పూర్తి చేయలేకపోయారు. నిరసన చేపట్టిన సభ్యులను సభా కార్యకలాపాలను కొనసాగించడానికి సహకరించాలని ప్రశ్నోత్తరాల సమయాన్ని కొనసాగనివ్వాలని ఉప సభాపతి విజ్ఞప్తి చేశారు. సభలో ప్లేకార్డులు ప్రదర్శించడం నిబంధనలకు విరుద్దమని తెలిపారు అయినప్పటికి సభ్యులు ఆందోళనలు కొనసాగించడంతో సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. సభ తిరిగి మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైంది.

**NSD**

---------------------------

**RAJYA SABHA**

రాజ్యసభ ఈ రోజు సమావేశమైన వెంటనే జీరో అవర్‌ను ప్రారంభించింది. రాజ్యసభ చైర్మన్ సి పి రాధాకృష్ణన్ అనుమతితో కేంద్ర మంత్రులు అనేక నివేదికలను సభలో ప్రవేశపెట్టారు. పార్లమెంటు సభ్యుడు డాక్టర్ ఎల్ మురుగన్ పబ్లిక్ అకౌంట్ పబ్లిక్ అండర్‌టేకింగ్ కమిటీకి ఏడుగురు సభ్యుల ఎన్నిక కోసం తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సభలో మూజువాణి ఓటు ద్వారా ఈ తీర్మానాన్ని ఆమోదించారు. ఎస్సీ-ఎస్టీ సంక్షేమం కోసం కమిటీకి 10 మంది సభ్యుల ఎన్నిక కోసం తీర్మానాన్ని కూడా సభలో ఆమోదించారు. రాజ్యసభ చైర్మన్ సి పి రాధాకృష్ణన్ అనుమతితో వివిధ రాజకీయ పార్టీల సభ్యులు అత్యవసర అంశాలను లేవనెత్తారు.

**NSD**

---------------------------

**SBI REPORT - INDIA US DEAL**

అమెరికాతో వాణిజ్య ఒప్పందం తర్వాత దేశ వాణిజ్య మిగులు ఏటా 90 బిలియన్ యుఎస్ డాలర్లు దాటవచ్చని భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) పరిశోధన ఒక నివేదిక పేర్కొంది. అమెరికాతో వార్షికంగా అదనపు వాణిజ్య మిగులు కనీసం 45 బిలియన్ యుఎస్ డాలర్లుగా ఉండనుందని, ఇది జాతీయ స్థూల ఉత్పత్తిలో 1.1 శాతం, విదేశీ మారక నిల్వలలో 3 బిలియన్ యుఎస్ డాలర్లు ఆదావుతుందని తెలిపింది. EU, UKతో విస్తృత వాణిజ్య ఒప్పందాల నేపథ్యంలో అమెరికాతో వాణిజ్య ఒప్పందం భారత్ ను ఒక ప్రత్యేకమైన

వ్యూహాత్మక స్థానానికి  చేరుస్తుందని, దీనితో దేశం, ఎగుమతిదారులు   చాలా లాభం పొందే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. ఎస్బీఐ గ్రూప్ చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్ మాట్లాడుతూ,  ప్రాథమిక అంచనాల ప్రకారం, భారత ఎగుమతిదారులు అమెరికాకు టాప్ 15 వస్తువుల ఎగుమతులను ఒక సంవత్సరంలో 97 బిలియన్ యుఎస్ డాలర్లు పెంచవచ్చని, మిగిలిన వస్తువుల ఎగుమతులు సునాయసంగా 100 బిలియన్ యుఎస్ డాలర్ల మార్కును దాటవచ్చని పేర్కొంది.

**NSD**

----------------------------

**US-INDIA-TRUMP**

భారత్ తో వాణిజ్య ఒప్పందాన్ని చారిత్రాత్మకమైనదిగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు.   అమెరికాతో    వాణిజ్య ఒప్పందాలు కలిగి ఉన్న ఇతర దేశాలకు బొగ్గు ఎగుమతులను  గణనీయంగా పెంచనున్నట్లు తెలిపారు. తన నాయకత్వంలో, అమెరికా ఒక భారీ ఇంధన ఎగుమతిదారుగా మారబోతోందని ఆయన అన్నారు. గత కొన్ని నెలల్లో, అమెరికా భారత్, జపాన్, కొరియా   ఇతర దేశాలతో చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుని, దాని బొగ్గు ఎగుమతులను  పెంచుకుందని  అన్నారు. అమెరికా ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా బొగ్గును ఎగుమతి చేస్తోందని,      ఆ బొగ్గు నాణ్యత ప్రపంచంలోనే అత్యుత్తమమైనదని  ట్రంప్ 'ఛాంపియన్ ఆఫ్ కోల్' కార్యక్రమంలో అన్నారు.

**NSD**

-------------------------

**TEXTILE- INDIA-US TRADE**

భారత్   అమెరికా దేశాల మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని వస్త్ర పరిశ్రమ స్వాగతించింది. ఈ ఒప్పందం  ఇరుదేశాల మధ్య వ్యాపారాన్ని పెంచుతుందని అలోక్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డైరెక్టర్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధ్యక్షుడు అనిల్ రాజ్‌వంశీ అన్నారు. ఈ ఒప్పందం వల్ల వస్త్ర రంగంలోని 4.5 కోట్లకు పైగా ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ  ఒప్పందం కార్యాచరణ ఉపాధిని కూడా సృష్టిస్తుందని పరిశ్రమలో ఉత్పాదకతను పెంచుతుందని  రాజ్‌వంశీ అన్నారు.

**(S/B- ANIL RAJVANSHI )**

**NSD**

---------------------------

**PREZ VP DAYANAND SARASWATI**

స్వామి దయానంద సరస్వతి జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ నివాళులర్పించారు. స్వామి దయానంద సరస్వతి యావత్ సమాజానికి, దేశ విద్యా వ్యవస్థకు అమూల్యమైన మార్గదర్శకత్వం అందించారని సామాజిక మాధ్యమం పోస్ట్‌లో, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఆయన స్థాపించిన ఆధ్యాత్మిక విద్యా సంస్థల ద్వారా దేశం ఎల్లప్పుడూ ప్రయోజనం పొందుతుందని రాష్ట్రపతి అన్నారు. మహర్షి దయానంద సరస్వతి తన జీవితం యావత్తు మూఢనమ్మకాలు, ఆడంబరాలు సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటానికి అంకితం చేశారని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు.

**NSD**

---------------------------

**REV. LS- INDUSTIAL CODE BILL**

2020 నాటి పారిశ్రామిక సంబంధాల నియమావళి తో భర్తీ అయిన కొన్ని చట్టాల కొనసాగింపుపై భవిష్యత్తులో ఎటువంటి అనవసరమైన చిక్కులు రాకుండా ఉండటానికి, నిన్న లోక్‌సభలో ఒక సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. పారిశ్రామిక సంబంధాల నియమావళి (సవరణ) బిల్లు 2026ను కేంద్ర కార్మిక ఉపాధి మంత్రి మన్సుఖ్ మాండవీయ జీరో అవర్‌లో సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లును నేడు పరిశీలనకు స్వీకరించి ఆమోదించాలని భావిస్తున్నారు. బిల్లు లక్ష్యాలు ప్రవేశపెట్టడానికి గల కారణాల ప్రకటన ప్రకారం, కార్మిక సంఘాలు, పారిశ్రామిక ఉపాధి, పారిశ్రామిక వివాదాలకు సంబంధించిన 1926 నాటి ట్రేడ్ యూనియన్ల చట్టం, 1946, పారిశ్రామిక ఉపాధి (స్టాండింగ్ ఆర్డర్లు) చట్టం, 1946 పారిశ్రామిక వివాదాల చట్టం, 1947లను పారిశ్రామిక సంబంధాల నియమావళి, 2020 భర్తీ చేస్తుంది.

**NSD**

---------------------------

**ADD. REV. NT.ICC MEN'S T20 WORLD CUP**

ఐసీసీ పురుషుల టి20 ప్రపంచ కప్ లో ఈరోజు సాయంత్రం 7 గంటలకు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో భారత్, నమీబియాతో తలపడనుంది. మధ్యాహ్నం 3 గంటలకు ముంబైలోని వాంఖడే స్టేడియంలో నేపాల్, ఇటలీతో తలపడనున్నాయి.

**NSD**

---------------------------

**TELANGANA - MUNICIPAL ELECTIONS**

తెలంగాణలో కొన్ని చెదురుమదురు సంఘటనలు మినహా, మున్సిపల్ ఎన్నికలు నిన్న ప్రశాంతంగా ముగిశాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 73.01 శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పెద్ద సంఖ్యలో ఓటింగ్లో పాల్గొన్నారు. పురపాలక సంఘాలలో, యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్‌లో అత్యధికంగా 91.91 శాతం పోలింగ్ నమోదు కాగా, నల్గొండ జిల్లాలోని నందికొండలో అత్యల్పంగా 59.68 శాతం పోలింగ్ నమోదైంది. నగరపాలక సంస్థల విషయానికొస్తే, నల్గొండలో అత్యధికంగా 77.36 శాతం పోలింగ్ నమోదైంది, నిజామాబాద్‌లో అత్యల్పంగా 59.12 శాతం పోలింగ్ నమోదైంది. మహిళా ఓటర్లు 73.39 శాతం ఓటింగ్ నమోదు చేయగా, పురుష ఓటర్లు 72.63 శాతం ఓట్లు వేశారు. రేపు ఓట్ల లెక్కింపు జరుగుతుందని అధికారులు తెలిపారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ విజయవంతమైందని, దీనికి ప్రధాన కారణం ప్రజల ఉత్సాహంతో భాగస్వాములు కావటమేనని అధికారులు భావిస్తున్నారు.

**NSD**

---------------------------

**VANDE MATRAM- GOVT**

భారత జాతీయ గేయం, వందేమాతరం ఆలాపన పై ప్రభుత్వం వివరణాత్మక మార్గదర్శకాలను జారీ చేసింది, జాతీయ గేయం, జాతీయ గీతాన్ని కలిసి ఆలపించాల్సి వచ్చినప్పుడు అధికారికంగా గుర్తించిన ఆరు చరణాలను ముందుగా పాడాలని ఆదేశించింది. రాష్ట్రపతి రాక, జాతీయ జెండా ఆవిష్కరణ గవర్నర్ల ప్రసంగాలు వంటి ముఖ్యమైన రాష్ట్ర సందర్భాలలో పూర్తి ఆరు చరణాలను ఆలపించాలి లేదా ప్లే చేయాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశించింది.

ఈ ఆదేశాల ప్రకారం, రాష్ట్ర అధికారిక కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహించే ఇతర కార్యక్రమాలలో రాష్ట్రపతి లేదా గవర్నర్ రాక, నిష్క్రమణల సమయాలలో అధికారికంగా గుర్తించిన జాతీయ గేయాన్ని ప్లే చేయాలి. రాష్ట్రపతి ఆకాశవాణి, దూరదర్శన్ లలో జాతిని ఉద్దేశించి ప్రసంగించే ముందు తర్వాత, జాతీయ పతాకాన్ని కవాతుకు తీసుకువచ్చినప్పుడు కూడా ఈ గేయాన్ని ప్లే చేయాలి.

**NSD**

---------------------------

**BHUVNESH : PAWAN DPP 12.02.2026**

**LS - ADJOURN**

Lok Sabha has been adjourned till 12 noon following opposition uproar during Question Hour. When the House assembled for the day, the Presiding officer Krishna Prasad Tenneti tried to take up Question Hour but the opposition members including Congress, TMC and DMK among others trooped into the well and started sloganeering.

Amidst the noisy scene, Minister of State for Power, Shripad Yesso Naik tried to answer the Question related to Aggregate technical and Commercial losses in power sector but he could not complete his reply due to disruption in proceedings. The Presiding officer appealed to protesting members to allow the House to function and take up Question Hour. He said that bringing placards into the House is against the rules. The opposition members continued with their protest leading to the adjournment of the House till 12 noon.

**DIPENDRA/SANJEEV/1125 HRS**

**RAJYA SABHA**

The Rajya Sabha took up Zero Hour when the House assembled for the day for proceedings. Union Ministers have laid the several reports on the table with permission of Rajya Sabha Chairman C P Radhakrishnan. During the proceedings, Member of Parliament Dr L Murgan moved the Motion for the election of seven members to the committee on Public Account and Public Undertaking. The Motion was adopted by the voice vote in the house. The Motion for the election of 10 members to committee for the welfare of SC-ST has also been adopted in the house. Members from different political parties have raised issues of urgent importance with permission of Rajya Sabha Chairman C P Radhakrishnan during the zero hour.

**SBI REPORT - INDIA US DEAL**

State Bank of India (SBI) Research Report has said that India's trade surplus with the US may cross 90 billion US dollars annually after the trade deal, with at least a 45 billion US dollars annual additional trade surplus with the US, which is 1.1 per cent of the GDP, and savings of 3 billion US dollars in forex reserve. The report further said that the trade deal with the US, back on the heels of wide arc of trade deals with the EU and the UK, catapults India to a unique strategic position wherein the country, as also its exporters, are poised to gain much, without ceding meaningful ground on matters of sensitivities. SBI's Group Chief Economic Adviser Dr. Soumya Kanti Ghosh said that as per their preliminary estimates, Indian exporters may increase exports of top 15 items to the US by 97 billion US dollars in a year, including the remaining items the potential may easily cross 100 billion US dollar mark.

**US-INDIA-TRUMP**

US President Donald Trump has hailed the trade deal with India as historic and said America will increase its coal exports dramatically to the country and to others with which it has trade agreements. He said that under his leadership, US is becoming a massive energy exporter. He said that in just the past few months, US has made historic trade deals with India, Japan, Korea and others to increase its coal exports dramatically. Trump said in a 'Champion of Coal' event that US is now exporting coal all over the world,

and the quality of its coal is supposed to be the finest anywhere in the world. Last week, the US and India announced they have reached a framework for an interim agreement on trade.

**TEXTILE- INDIA-US TRADE (MUST FOR MORNING)**

The textile industry has hailed the Interim Trade Agreement achieved between India and the United States. Director of Alok Industries Limited and President of Reliance Industries Limited, Anil Rajvanshi, said the agreement will increase business between India and the United States. He added that the deal will benefit over 4.5 crore people in the textile sector. Mr Rajvanshi also said the framework will also generate employment and boost productivity in the industry.

**(S/B- ANIL RAJVANSHI - IN GNR MAIL)**

**PREZ VP DAYANAND SARASWATI**

President Droupadi Murmu and Vice President C.P Radhakrishnan have paid tribute to Swami Dayanand Saraswati on his birth anniversary. In a social media post, President Droupadi Murmu said that Swami Dayanand Saraswati provided invaluable guidance to the entire society as well as to the country's education system. She said that the country has been and will always continue to be benefited by the spiritual and educational institutions established by him. Vice President C.P Radhakrishnan said that Maharishi Dayanand Saraswati devoted his entire life to the struggle against superstition, ostentation, and social evils. He added that his efforts in the spread of education, the empowerment of women, and the preservation of Indian culture provided the nation with a new ideological direction and a sense of self-respect. Mr Radhakrishnan added that contributions to the establishment of a classless, caste-free, and egalitarian society, as well as the dissemination of high moral values, continue to serve as an inspiration for everyone even today.

**TELANGANA - MUNICIPAL ELECTIONS**

Municipal elections in Telangana concluded peacefully, apart from a few stray incidents, with electoral officials reporting a total voter turnout of 73.01 percent across the state. Voters turned out in large numbers to

exercise their franchise. Among the municipalities, Choutuppal in Yadadri Bhuvanagiri district registered the highest turnout at 91.91 percent, whereas Nandikonda in Nalgonda district recorded the lowest at 59.68 percent. Regarding the municipal corporations, Nalgonda registered the highest polling at 77.36 percent, and Nizamabad recorded the lowest at 59.12 percent. Female voters held a slight edge in participation, with a turnout of 73.39 percent compared to 72.63 percent for male voters. Officials stated that the counting of votes will take place on the 13th of this month. Overall, authorities noted that the democratic process was successful, largely due to the enthusiastic participation of the people.

**REV. LS- INDUSTIAL CODE BILL**

Seeking to avoid any future unwarranted complication over continuity of certain laws replaced by the Industrial Relations Code of 2020, an amendment bill was introduced in the Lok Sabha yesterday. The Industrial Relations Code (Amendment) Bill 2026 was introduced by Union Minister of Labour and Employment Mansukh Mandaviya in the House during Zero Hour. The Bill is expected to be taken up for consideration and passing today. According to the statement of objects and reasons of the Bill, the Industrial Relations Code, 2020 replaces the Trade Unions Act, 1926, the Industrial Employment (Standing Orders) Act, 1946 and the Industrial Disputes Act, 1947, relating to trade unions, industrial employment and industrial disputes.

**VANDE MATRAM- GOVT**

The government has issued detailed guidelines on the observance of India’s National Song, Vande Mataram, directing that all six stanzas of the official version must be rendered first whenever the National Song and the National Anthem are performed together. According to the Union Home Ministry, the full six-stanza version is to be sung or played on key state occasions such as the arrival of the President, the unfurling of the National Flag, and addresses by Governors, among other formal events. Under these directions, the official version of the National Song shall be played on the occasion of Civil Investitures, upon arrival and departure of the

President and Governor at formal State functions and other functions organised by the Government. It should also be played immediately before and after the President addresses the Nation over All India Radio-Akashvani and Television, and when the National Flag is brought on parade. The Ministry further added that people present at assemblies where the national song is performed must stand in an attention posture.

**ADD. REV. NT.ICC MEN'S T20 WORLD CUP**

Tomorrow, India will take on Namibia at Arun Jaitley Stadium, Delhi at 7 p.m. Sri Lanka will play Oman at their home venue in Balagolla at 11 a.m., and Nepal will clash with Italy at Wankhede Stadium in Mumbai at 3 p.m.